- బీహార్‌లో ఎన్డీయేకు విపక్షం గట్టిపోటీ
- చిలుక పలుకు.. పంపిందీ జైలుకు
- అనామక రాజకీయ హోర్డింగ్‌లపై ఈసీ నజర్
- చైనాలో బ్రెయిన్ డెడ్ వ్యక్తికి పంది కిడ్నీ
- అల్ట్రాప్రాసెస్డ్ ఫుడ్‌తో ప్రాణాలకు ముప్పు

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




మరో 5 రోజులు వర్ష సూచన

తెలంగాణలో ఉరుములు, మెరుపులతో వర్షాలు

హైదరాబాద్ వాతావరణ శాస్త్రవేత్త డాక్టర్ శ్రావణి > 2


గురువారం THURSDAY 11.4.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 307 ‖ వెల (Price) రూ.6.50 | తదియ

గురువారం, సూర్యోదయం: 6-03, సూర్యాస్తమయం: 6-31. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: తదియ పగలు 3-04 వరకు. నక్షత్రం: కృత్తిక రాత్రి 1-38 వరకు. వర్జ్యం: పగలు 2-22 నుంచి పగలు 3-52 వరకు. రాహుకాలం: పగలు 1-50 నుంచి పగలు 3-23 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-12 నుంచి ఉదయం 11-02 వరకు. అమృతకాలం: రాత్రి 11-22 నుంచి రాత్రి 12-52 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## నేడే ఈద్

**కనిపించిన నెలవంక**

**ఉపవాసదీక్షలు ముగింపు**

హైదరాబాద్, ఏప్రిల్10 (నమస్తే తెలంగాణ): ప్రపంచవ్యాప్తంగా ముస్లిలు గురువారమే పవిత్ర రంజాన్ పర్వదినాన్ని జరుపుకోనున్నారు. బుధవారం సాయంత్రం నెలవంక కనిపించిందని సౌదీ అరేబియా ప్రకటించింది. నెలవంకను ప్రారంభసూచకంగా భావించే ముస్లింలు ఉపవాస ముగింపును సైతం నెలవంక దర్శనంతోనే పాటించడం ఆనవాయితీ. మార్చి 12 నుంచి ప్రారంభమైన ఉపవాస దీక్షలను ముస్లింలు నేటితో ముగించి, ఈద్-ఉల్-ఫితర్‌ను నిర్వహించనున్నారు. ప్రత్యేక ప్రార్థనల కోసం ఇప్పటికే అన్ని ప్రముఖ మసీదుల వద్ద అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



> 3

కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా

## నివేదిత

**పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటన**

**సాయన్న కుటుంబం కృతజ్ఞతలు**



> 7

## ఢిల్లీ మంత్రి రాజీనామా

**ఆప్‌ను వీడిన రాజ్‌కుమార్**

**పార్టీలో అవినీతి, దళితులకు గౌరవం లేదని ఆరోపణ**



> 7

## డీకేకు లోకాయుక్త నోటీసులు

డాక్యుమెంట్లు సమర్పించండి

అక్రమాస్తుల కేసులో ఆదేశం

ఎన్నికల వేళ కీలక పరిణామం

**• వడ్లకు మద్దతు ధర కోసం..**



ధాన్యం ధర తగ్గించారని ఆరోపిస్తూ బుధవారం జనగామ మార్కెట్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడుతున్న స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**• మిర్చికి గిట్టుబాటు ధర కోసం..**



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మార్కెట్‌లో బుధవారం మిర్చి ధర తగ్గించారని ఆరోపిస్తూ రైతులు ఆందోళనకు దిగడంతో పోలీసుల సమక్షంలో టెండర్ నిర్వహిస్తున్న వ్యాపారులు

# రైతుకు దుఃఖం.. దళారికి రొక్కం

## సర్కారు కేంద్రాల్లో కానరాని కొనుగోళ్లు

తక్కువ ధరకు కొంటున్న వ్యాపారులు

క్వింటాలుకు రూ.200 వరకు తగ్గింపు

పేరుకే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఇప్పటికీ కేంద్రాలకు చేరని గోనె సంచులు

కాంటాలు కావు.. మిల్లుల కేటాయింపుల్లేవు

అధికారులకు టోకెన్ బుక్కులే అందలేదు

**• నాల్గు రోజులైతాంది**



*నాకున్న నాలుగు ఎకరాల్లో యాసంగిలో దొడ్డురకం వరి ఏసిన. నాలుగు రోజుల కిందట వరి కోసి కమలాపూర్ ఐకేపీ కొనుగోలు కేంద్రంల వడ్లు పోసిన. ఆరబోసిన వడ్లు ఎండినయ్. ఎత్తుతామంటే బార్దాన్(బస్తాలు) ఎప్పుడు వస్తదో చెప్తలేరు. పండుగ సెలవులు ఉన్నయని ఏదేదో చెబుతాండ్రు.*

**- కుమ్మరి రాజు, గూడూరు, కమలాపూర్ మండలం, హనుమకొండ జిల్లా**

వరంగల్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి అన్నదాతలు అరిగోస పడుతున్నారు. సర్కారు నిర్లక్ష్యంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో రేయింబవళ్లు పడిగాపులుకాస్తున్నారు. వడ్లను ఎండపోసి, కుప్పపోసి కాపలా ఉంటూ అదనపు భారాన్ని మోస్తున్నారు. ప్రభుత్వం నుంచి ధాన్యం కొనుగోలుపై స్పందన లేకపోవడంతో విసిగి వేసారి దళారులు, వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా వ్యాపారులు క్వింటాలుకు రూ. 200 ధర తగ్గించి ఇచ్చి రైతులను దగా చేస్తున్నారు. 'రైతులకు ధాన్యం కొనుగోలుపై రూ. 500 బోనస్ ఇస్తాం' అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. బోనస్ సంగతి దేవుడెరుగు.. కనీసం ధాన్యం కొనుగోళ్లను సరిగా చేయడం లేదని రైతులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు పోటీపడి మరీ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను > 2వ పేజీలో

## గిట్టుబాటు ధరపై మిర్చి రైతుల ఆందోళన

**కేసముద్రంలో మార్కెట్ కార్యాలయం ముట్టడి**

**తేమలేని నాణ్యమైన మిర్చికి తగ్గిన ధర** > 2

**కూలీలకు ఇచ్చిన డబ్బులు కూడా వచ్చే పరిస్థితిలేదు**

**రైతుల ఆందోళనతో దిగివచ్చిన అధికారులు**

**క్వింటాలుకు రూ.500 నుంచి 1000 పెంపు**

## సీఎం రేవంత్, బీజేపీ, ఆంధ్రజ్యోతిపై

# ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు

ముఖ్యమంత్రి హోదాలో ఉండి రెచ్చగొట్టే వ్యాఖ్యలా?

బీజేపీ అధికారిక ఎక్స్ ఖాతా నుంచి కించపరిచే పోస్టులు

పార్లమెంట్ ఎన్నికల్లో దురుద్దేశంతో తప్పుడు కథనాలు

బీఆర్ఎస్ ప్రతిష్ఠను దిగజారుస్తున్నవారిపై చర్యలకు వినతి

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ): ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు బీజేపీపై, ఆంధ్రజ్యోతి పత్రికపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు బుధవారం మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ కేంద్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ఎన్నికల ముఖ్య కమిషనర్‌కు, రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశారు. బాధ్యత గల ముఖ్యమంత్రి పదవిలో ఉన్న రేవంత్‌రెడ్డి ప్రజలను రెచ్చగొట్టడమే కాకుండా, గౌరవ స్థానంలో ఉన్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబసభ్యుల పరువుకు భంగం కలిగేలా ప్రవర్తించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నెల 6న నిర్వహించిన తుక్కుగూడ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 'చర్లపల్లి జైల్లో డబుల్ బెడ్‌రూం కట్టిస్తున్నా.. నీకూ, నీ కొడుక్కు, నీ అల్లుడికి, నీ బిడ్డకు' అంటూ కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనని బీఆర్ఎస్ పేర్కొన్నది. ఎన్నికలు సజావుగా సాగాలంటే సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా నిషేధం విధించాలని విజ్ఞప్తి చేసింది.

### బీజేపీపై చర్యలు తీసుకోండి

బీజేపీపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సంఘానికి నివేదించింది. ఈ నెల 8న బీజేపీ అధికారిక ఎక్స్ (ట్విట్టర్) వేదికగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సహా పార్టీ నేతలను కించపరుస్తూ వారి పరువు, ప్రతిష్ఠలకు భంగం కలిగే విధంగా బీజేపీ వ్యవహరించిందని బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. ఈ పోస్టును తక్షణమే తొలగించి, ఇందుకు > 5వ పేజీలో



## దానంపై హైకోర్టులో బీఆర్ఎస్ పిటిషన్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ

ఫిర్యాదు చేసినా స్పీకర్ తాత్సారం

అనర్హుడిగా ప్రకటించాలని వినతి

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ): ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ హైకోర్టులో బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేసింది. దానం బీఆర్ఎస్ బీ-ఫాంపై ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారని.. ఇప్పుడు ఆ పార్టీ తరపున > 3వ పేజీలో



## సాంబార్ లేని ఇడ్లీ రసం లేని వడ

**నీటి కష్టాలతో మారిన బెంగళూరు మెనూ**

**మాల్స్‌లోని టాయిలెట్ల వాడకానికీ టోకెన్ సిస్టమ్**

**గుక్కెడు నీటికీ అల్లాడిపోతున్న సిలికాన్ సిటీ ప్రజలు**

**వాటర్ ఏటీఎంలు, ఆర్వోలను మూసేసిన ప్రభుత్వం**

**రూ. 20 వాటర్ క్యాన్ 120.. ట్యాంకర్ ధర 2 వేలు**

**అందినకాడికి దోచుకొంటున్న వాటర్ మాఫియా**

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ సర్కారు ఏలుబడిలోని కర్ణాటక రాజధాని బెంగళూరు.. గతంలో ఎన్నడూ చూడని నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నది. తాగునీటి కొరత కారణంగా నగరంలోని హోటల్స్, రెస్టారెంట్ యజమానులు తమ ఆహార మెనూలో నీరు ఎక్కువగా వాడే వంటకాలైన రసం, సాంబార్‌ను తొలగిస్తున్నారు. వాడిపారేసే ప్లేట్లను మాత్రమే వినియోగిస్తున్నారు. అటు నీటి కోసం ప్రజలు హాహాకారాలు చేసే దుస్థితి దాపురించింది. కాలనీలకు పదిరోజులకొకసారి కూడా మంచి నీటి సరఫరా జరుగకపోవడంతో ప్రజలు నీటి కోసం అల్లాడిపోతున్నారు. ప్రతీ > 7వ పేజీలో

# తాగునీళ్లు అడిగితే కేసు

రంగారెడ్డి జిల్లా పటేల్‌చెర్వుతండాలో ఘటన

మంచాల, ఏప్రిల్ 10: తాగునీటి కోసం జరిగిన గొడవ గ్రామస్థుడిపై కేసుకు కారణమైంది. రంగారెడ్డి జిల్లా మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలోని పటేల్‌చెర్వుతండా(పీసీతండా)లో జరిగిందీ ఘటన. స్థానికుల వివరాల ప్రకారం.. నెల రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా ఆగిపోవడంతో తండాకు చెందిన సపావట్ రాజు నాయక్ విషయాన్ని స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. రెండ్రోజుల క్రితం మిషన్ > 2వ పేజీలో



**• సమస్య నిజమే**

*పీసీతండాలో నెలరోజులుగా నీటి సమస్య ఉన్నది. నేను సర్పంచ్‌గా ఉన్నప్పుడు మిషన్ భగీరథ అధికారులు రోజూ తండాకు వచ్చి నీటి సరఫరాపై ఆరా తీసి సంతకాలు తీసుకునేవారు. ఇప్పుడు వారు అసలు రావడమే లేదు. తండాకు రాకుండా నీటిని సరఫరా చేస్తున్నట్టు వారే సంతకాలు పెట్టేస్తున్నారు.*

**-రాజునాయక్, మాజీ సర్పంచ్**

### పుట్టంగండి వద్ద అత్యవసర మోటర్లు

తాగునీటి అవసరాల కోసం 3 కోట్లతో పనులు

10 మోటర్లు.. రోజుకు 900 క్యూసెక్కులు > 2









# కాంగ్రెస్‌కు తేడా కొడుతున్నదా?

## రేవంత్‌రెడ్డి 'కుట్ర, దొంగదెబ్బ' వ్యాఖ్యలు దేనికి సంకేతం?

- **పాలనపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను గ్రహించారా?**
- **మొన్నటిదాకా ఎన్నికలు తమ పాలనకు రెఫరెండం అన్న సీఎం**
- **ఇప్పుడు కుట్రలంటూ సానుభూతి రాగం ఎత్తుకున్నదెందుకు?**
- **కరువుతో కాంగ్రెస్ సర్కారు పాలనపై పెరుగుతున్న వ్యతిరేకత**
- **పార్టీ నేతలకు ఓటమి భయం? అందుకే అంటీముట్టన్నట్టు!**
- **రేవంత్ వ్యాఖ్యలపై రాజకీయ వర్గాల్లో సర్వత్రా చర్చ**

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ): నాలుగు నెలల్లోనే కాంగ్రెస్‌కు క్షేత్రస్థాయిలో పరిస్థితులు ప్రతికూలంగా మారాయా? లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి తేడా కొడుతున్నదా? ప్రత్యర్థులపై ఎప్పుడూ ఎదురుదాడి చేసే రేవంత్‌రెడ్డి.. ఎందుకు సడన్‌గా ఎమోషనల్ మాటలు మాట్లాడారు? పాలనపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను పసిగట్టారా? కుట్రలు చేస్తున్నరు, దొంగ దెబ్బ తీయాలనుకుంటున్నారు అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతం? పార్లమెంట్ ఎన్నికలు తమ పాలనకు కచ్చితంగా రెఫరెండమే అని ప్రకటించిన ఆయన > 5వ పేజీలో



జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం నెల్లుట్లలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో కడియం ముందే కాంగ్రెస్ నాయకుల తోపులాట

## కడియం ముందే కార్యకర్తల కొట్లాట


**ఘన్‌పూర్‌లో రెండుగా చీలిన నేతలు**

**కాంగ్రెస్ సమావేశంలో తోపులాట**

**ఎమ్మెల్యే శ్రీహరి, ఎంపీ అభ్యర్థి కావ్య సాక్షిగా నేతల మధ్య భగ్గుమన్న విభేదాలు**

**పార్టీలో బీఆర్ఎస్ నాయకుల చేరికను వ్యతిరేకిస్తూ ఫ్లెక్సీల చించివేత** > 5

# సాగునీటిపై నోరెత్తొద్దు



**మీడియాతో మాట్లాడవద్దు**

**ఇరిగేషన్ ఇంజినీర్లకు హుకుం**

**వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు తంటాలు**

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ): యాసంగి పంటలకు నీరు అందించడంలో ఘోరంగా విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం.. ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు అధికారుల నోరు నొక్కేస్తున్నది. ఇరిగేషన్ శాఖలోని ఇంజినీర్లెవరూ నోరెత్తవద్దని, మీడియాతో ఎవరూ మాట్లాడవద్దని హుకుం జారీ చేసింది. ఈఎన్సీలు, చీఫ్ ఇంజినీర్లు తప్ప ఎవరూ ఎలాంటి సమాచారాన్నీ మీడియాకు ఇవ్వవద్దని మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు పలువురు ఇంజినీర్లు చెప్తున్నారు. సాగునీటి యాజమాన్య నిర్వహణలో రేవంత్‌రెడ్డి సర్కారు వైఫల్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఇప్పటికే తీవ్ర > 2వ పేజీలో